రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

వికసించిన బ్రహ్మకమలం పుష్పం

బ్రహ్మ కమలం పుష్పానికి పూజలు చేస్తున్న మహిళలు

కొడంగల్,జూలై 21ప్రభాతవార్త
కొడంగల్ పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో నివాసముంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయురాలు రత్నమాల ఇంటిలో బ్రహ్మ కమలం పుష్పం వికసించడంతో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.హిమాలయాల్లో అరుదుగా కనిపించే బ్రహ్మ కమలం పుష్పం ఈశ్వరుడికి ప్రీతి పాత్రం.సంవత్సరానికి ఒకసారి మాత్రమే పుష్పాలు కాస్తాయని,అలాంటిది అరుదుగా కనిపించే బ్రహ్మ కమలం చెట్టుకు ఒకేసారి ఐదు పుష్పాలు వికసించడంతో మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘట్‌కేసర్‌లో భారీవర్షం...రోడ్లు జలమయం

-7.7 సెం.మీ వర్షపాతం -ఎడతెరిపిలేని వానతో ఇబ్బందులు

ఘట్‌కేసర్, జూలై 21, ప్రభాతవార్త: గత 4 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్ష ంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో భారీవ ర్షాలు కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఘట్‌కేసర్ మండలంలో 7.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. ఘట్‌కే సర్ పట్టణంలోని రహదారితో పాటు పలు కాలనీల రోడ్లు వరదనీటితో బురదమ యంగా మారాయి. ఎన్ఎఫ్‌సీనగర్, గాంధీనగర్, అంబేద్కర్‌నగర్ తదితర చోట్ల రోడ్లపై వర్షపు నీరు చేరింది. చౌదరిగూడ స్వర్ణగిరికాలనీ, మంసానీకాలనీ, యాదాద్రినగ ర్, వెంకటాపూర్‌లోని అరుంధతికాలనీలో రోడ్లపై నీరు చేరి ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎడతెరిపి లేని వర్షాలతో చెరువులు, కుంటల్లో వరదనీరు వచ్చి చేరుతున్నది. ఎగువనుంచి వస్తున్న వరదనీటితో ఎరుమల్లె వాగు ప్రవహిస్తుంది. భారీ వర్షాలతో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాల కారణంగా పాఠశాలలకు ప్రభుత్వం మూడురోజులపాటు సెలవులు ఇవ్వడంతో విద్యా ర్థులు బయటకు రాలేక ఇళ్లకే పరిమితమై టీవీలు, మొబైల్‌ఫోన్లకు అతుక్కుపోతున్నారు.

కురుస్తున్న వర్షాలతో కలెక్టర్ పర్యటన

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
జిల్లాలో కురుస్తున్న వర్షాలను పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ,జిల్లా ఎస్పీ కోటిరెడ్డితో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా నవాబ్ పేట్ మండ లం చించల్ పేట్ సమిపంలో గల వాగుపై నూతనంగా నిర్మించిన వంతెన వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.బ్రిడ్జి దగ్గర ఉన్న ప్రజలతో కలెక్టర్ ముచ్చటిం చగా,గతంలో వర్షాలు కురిసినప్పుడు ఎంతో ఇబ్బందిగా ఉండేదని,వంతెన నిర్మా ణం జరిగిన తర్వాత రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేదని ప్రజలు తమ సంతో షాన్ని వ్యక్తం చేశారు.కలెక్టర్ పర్యటనలో ఆర్డిఓ విజయకుమారి,తహసీల్దార్ రవీం దర్ ,గ్రామస్తులు ఉన్నారు.

వర్షాలకు కూలిన 19 ఇండ్లు

భాధితున్ని ఓదార్చుతున్న యంపిడిఓ,తదితరులు

పెద్దేముల్, జులై 21, ప్రభాతవార్త: ఇటి వల కురుస్తున్న భారీ వర్షాలకు మండలం లోని ఆయా గ్రామాలలో 19 ఇండ్లు కూలిపోయినట్లు యంపిడిఓ లక్ష్మప్ప తెలి పారు. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పెద్దేముల్ మండలంలోని దుగ్గా పూర్‌లో 1, గోపాల్‌పూర్‌లో 3, గొట్టపల్లి లో 4, ఖానాపూర్‌లో 3, మదనంతాపూ ర్‌లో 1, మారెపల్లిలో 3, మారెపల్లితాం డాలో 4 ఇండ్లు కూలిపోయాయి. కూలి పోయిన ఇండ్లను శుక్రవారం యంపిడిఓ లక్ష్మప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా యంపిడిఓ లక్ష్మప్ప మాట్లాడుతూ వర్షా లకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అంతేగాకుండా పురాతన ఇండ్లలో ఎవరు కూడా ఉండరాదని అన్నారు. ఇంకా రెండు రోజుల పాటు వర్షాలు ఉన్నందున ప్ర జలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఇండ్లు కూలిన భాధిత వివరాల నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. యంపిడిఓ వెంట యంపిఓ సుష్మ, మారెపల్లితాండా, దుగ్గాపూర్ గ్రామ సర్పంచ్‌లు పాండు నాయక్, పాష తదితరులు ఉన్నారు.

సిఎం వెళ్లేవరకు గేట్ లోపలనే గ్రామపంచాయతీ కార్మికులు

-మండల పరిషత్ ఆఫీస్ వద్ద గ్రామపంచాయతీ వర్కర్ల ఆందోళన
-సిఎం కెసిఆర్ రాజీవ్‌రహదారిన వెళ్తున్నందున ఆఫీస్ ప్రాంగణంలోకి పంపి గేట్ బంద్ చేసిన వైనం
-ముందస్తుగా గమనించి అప్రమత్తమైన పోలీసులు
-న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతున్న కార్మికులు

శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను (సిఎం నగరానికి వెళ్తున్నందున) ఎంపిడిఓ ఆఫీస్ ప్రాంగణంలోకి తరలించి గేట్ బంద్ చేసి బయటకు వారు వెళ్లకుండ ఉన్న పోలీసుల దృశ్యం

శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి) జూలై 21, ప్రభాతవార్త
సిఎం కెసిఆర్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రం నుంచి (ఫామ్ హౌజ్ నుంచి) నగరానికి శామీర్‌పేట రాజీవ్‌రహదారిన శుక్రవారం మధ్యాహ్నం నగరానికి వెళ్లారు. అయితే సిఎం కెసిఆర్ రాజీవ్‌రహదారిన వెళ్తున్నందున శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం వద్ద బయట ధర్నా (సమ్మె) చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు కనిపించకుండ, అడ్డుకోకుండ ఉండటానికి ముం దస్తుగ శామీర్‌పేట పోలీసులు వారిని ఎంపిడిఓ,తహసీల్దార్‌ల ఆఫీస్ ప్రాం గణంలోకి పంపించి గేట్ బంద్ చేసి బందోబస్తు పెట్టారు. సిఎం కెసిఆర్ వెళ్లిన తరువాతనే పోలీసులు గేట్‌ను తెరిచారు. శుక్రవారం మధ్యాహ్నం సుమారు 3.20గంటల సమయంలో సిఎం కెసిఆర్ ఎర్రవల్లి నుంచి నగరా నికి రాజీవ్‌రహదారిన వెళ్తున్నందున శామీర్‌పేట పోలీసులు రాజీవ్‌ర హదారిన, మండల కార్యాలయం వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేశా రు. రాష్ట్ర వ్యాప్తంగ గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో ఉంటూ మండ ల కార్యాలయాల వద్ద నిరసనలు, ఆందోళనలు,ధర్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం బయట అంబేద్కర్ విగ్రహం వద్ద గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో ఉంటూ ధర్నా చేస్తున్నారు. అదే సమయంలో సిఎం కెసిఆర్ శామీర్‌పేట రాజీవ్ రహదారి చెరువుకట్ట, మండల కార్యాలయం ముందు గల రాజీవ్ రహదారిన సిఎం వెళ్తున్నందున పోలీసులు ముందస్తుగ బందోబస్తును ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు రాజీవ్‌రహదారికి చేరువనే ఎంపిడిఓ,తహసీల్దార్ ఆఫీస్‌ల ముందుగల అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేస్తున్నారు. గ్రామపంచాయతీ కార్మికులు రాజీవ్‌రహదారి వైపున వెళ్లకుం డ, ధర్నా చేస్తున్నట్లు ఒక వేళ ప్లేకార్డులుకూడ పట్టకుండ కనిపించకుండ ఉండటానికి వారిని ముందుగానే పోలీసులు వారిని మండల కార్యాలయ ప్రాంగణంలోకి తరలించి గేట్ బంద్ చేసి బయటకు రాకుండ పోలీసులు అడ్డుకున్నారు. అయితే గ్రామపంచాయతీ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తు తాము వర్షంలోనూ ఉంటూ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ధ ర్నా చేస్తున్నామని, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేయటం జరుగుతుందని గ్రామపంచాయతీ కార్మికులు పేర్కొన్నారు. తా ము సిఎం కెసిఆర్‌ను అడ్డుకోవాలని అనుకోవటం లేదని, తమ నిరసనను, ధర్నాను సిఎం వెళ్తు చూస్తారని అనుకున్నామన్నారు. అయితే శామీర్‌పేట పోలీసులు తమను కనిపించకుండ ఎంపిడిఓ,తహసీల్దార్ ఆఫీస్ గేట్‌లోకి పంపించారని ఇదీ ఎంత వరకు సబబు అని, ఇదీ అన్యాయమని గ్రామపం చాయతీ వర్కర్స్ ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్నామని, కనీస వేతనాలకు కూడ తాము నోచుకోవటం లేదని ప్రభుత్వం స్పందించాలని గోడును వినిపించ టానికి సమ్మెలో ఉంటూ ధర్నాలో పాల్గొంటున్నామని గ్రామపంచాయతీ కార్మికులు పేర్కొన్నారు. శామీర్‌పేట సిఐ నిరంజన్‌రెడ్డి మండల కార్యాల యం వద్దనే రాజీవ్‌రహదారిన ఉండి సిఎం కెసిఆర్ వెళ్లె వరకు బందోబ స్తును ఏర్పాటు చేయటం జరిగింది. దీనిలో ఎస్ఐ మునీందర్, పోలీసు సిబ్బంది బందోబస్తులో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా గ్రామపంచా యతీ వర్కర్ల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నట్లు వారు పేర్కొ న్నారు. సమ్మెలో ఉంటూ రోజులు గడుస్తున్నా ప్రభుత్వం తమను పట్టించు కోకపోవటం దారుణమని, గ్రామాల్లో పారిశుద్ధ్యం కుంటుపడుతుందని అన్నారు. చాలీచాలని వేతనాలు పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమకు గతంలో హామీ ఇచ్చిన విధంగ కనీస వేతనాలు చెల్లించాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సౌక ర్యం కల్పించాలని, రెగ్యులరైజ్డ్ చేయాలని గ్రామపంచాయతీ వర్కర్లు ప్రభు త్వాన్ని కోరారు.గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించాలని తమ సమస్యలను ప్రభుత్వ దృష్టి కి తీసుకవెళ్లాలని వారు కోరారు.

అధికారులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు.జిల్లాలో కురుస్తున్న వర్షాలపై శుక్రవా రం అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ భారీ వర్షాలు కురుస్తు న్నందున అధికారులంతా అప్రమత్తతో అందుబాటులో ఉండి గ్రామాలలో విస్తృతంగా తిరుగుతూ అవసరం మేరకు తక్షణ సహాయక చర్యలు చేపడు తూ ఉండాలని సూచించారు.పురాతన,శిథిల భవనాల గోడలు కూలే పరిస్థితు లు ఉంటే వాటిని గుర్తించి నివాసితులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తర లించాలన్నారు.జిల్లాలో ఉన్న చెరువులు,రిజర్వాయర్లు,కాల్వల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో ఇప్పటికే 45 చెరువులు పొంగిపొర్లుతున్నాయని చెరువులు,లోతట్టు ప్రాంతాలపై ప్రత్యే క నిఘా పెట్టి 24 గంటలు రెవెన్యూ పోలీసు సిబ్బందితో పర్యవేక్షించాలని ఆయన అన్నారు.జిల్లా అధికారులు తహసీల్దారులు,ఎంపిడిఓ,ఎంపివోలు ఇం జనీరింగ్ అధికారులు భారీ వర్షాల నేపథ్యంలో హెడ్‌క్వార్టర్‌లో ఉండి సమ న్వయంతో పనులు చేయాలన్నారు.జిల్లాలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.పరిస్థితులు మెరుగుపడే వరకు తెగిపోయిన కల్వర్టులు,రోడ్లపై ప్రవాహాలు ఉన్నచోట రహ దారిని మూసివేయాలని ప్రజలు దాటకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు.వర్షాలు తగ్గిన వెంటనే తెగిపోయిన రోడ్లకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి పునరుద్ధరించాలని అన్నారు.ఎలాంటి ప్రాణ,ఆస్తి జంతు నష్టం వాటిల్లకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా అవసం మైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుం డా జిల్లా వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి గ్రామీణ ప్రాంతాలలో ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలన్నారు.ఓటరు జాబితాలో కొత్తగా నమోదు,తొలగింపులు,తప్పులు సవరణలకు సంబంధించిన ఫామ్ -6,7, 8లో ఉన్న పెండింగ్ పనులను పరిశీలించి పారదర్శకంగా పూర్తి చేయాల న్నారు.ఇప్పటి వరకు ఓటర్ జాబితా నుండి తొలగించిన పేర్లను క్షేత్రస్థా యిలో పరిశీలించుకోవాలన్నారు.శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణం లో పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యల పరిష్కారం కోసం ప్రతి తహసీల్దార్ రోజుకు కనీసం 30 దరఖాస్తులు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నా రు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,లింగ్యా నాయక్, జిల్లా అధికారులు ,వికారాబాద్,తాండూర్ ఆర్డిఓ,తహసీల్దారులు,ఎంపిడివోలు ,ఎంపిలు,మున్సిపల్ కమిషనర్లు,ఇంజనీరింగ్ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డికి ఎంపిపి, నాయకుల సన్మానం

బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, జూలై 21, ప్రభాతవార్త:
బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిని రాష్ట్ర కార్యవర్గసభ్యులు-ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శ న్‌రెడ్డి సన్మానించారు. ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ఎంపిపి తో పాటు ఘట్‌కేసర్ మండలానికి చెందిన పలువురు బిజెపి నాయకులు కిషన్‌రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు-ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి, మండల ప్రధానకార్యదర్శి కొట గిరి ప్రభంజన్‌గౌడ్, బిజెవైఎ ం జిల్లా కార్యదర్శి శివనాయక్, పోచారం మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు అజయ్‌యాదవ్, నరేశ్, నాయకులు బసవ రాజుగౌడ్, వీరా రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వంశీ, శేఖర్, శివసాయి తదతరులు పాల్గొన్నారు.

వర్షాల నేపథ్యంలో మున్సిపాల్టీల్లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు : కలెక్టర్

-అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూలై 21, ప్రభాతవార్త
కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని మున్సిపా ల్టీల్లో కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అందరు అప్రమత్తంగ ఉం టూ అందుబాటులో ఉండాలని అన్నారు. అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారం ఆయన పేర్కొంటూ జిల్లా వ్యాప్తంగ గత నాలుగైదు రోజు లుగ ఎడతెరిపి లేకుండ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజలు కూడ అధికారులకు సహకరించాలన్నారు. అన్ని మున్సిపాల్టీల్లో కంట్రోల్‌రూమ్స్ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. శిథిలా వస్థలో ఉన్న కూలిపోయే ఇళ్లలో ప్రజలు ఉండకుండ చూడాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. మరో మూడు, నాలుగు రోజుల పాటు మున్సిపల్ కార్పోరేషన్లు వారీగ కంట్రోల్ రూమ్ నెంబర్లు బోడుప్పల్-040-27215959, జవహర్‌నగర్- 9963996908, 807406 4746, నిజాంపేట్-040-29569700, ఫీర్జాదిగూడ-7331164056, దమ్మా యిగూడ-9666703077, దుండిగల్-9542715377, ఘట్‌కేసర్- 915408 3772, గుండ్లపోచంపల్లి-9666182138, కొంపల్లి-180042575 90, మేడ్చ ల్-9392011506, నాగారం-9640010053, పోచారం- 8985 773105, తూంకుంట-9154279697 ఫోన్ నెంబర్లు కంట్రోల్‌రూమ్‌లకు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. వర్షాలు కురు స్తున్నందున ప్రజలకు అధికారులు అన్ని వేళలా అందుబాటులో ఉండే విధంగ ఈ కాల్‌సెంటర్లను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రమాదవశాత్తు కింద పడి మేస్త్రి మృతి

శామీర్‌పేట, జూలై 21, ప్రభాతవార్త
తూంకుంటలో భవన నిర్మాణం పనుల కోసం వెళ్లి ప్రమాదవశాత్తు పై అంతస్థు నుంచి కింద పడి ఓ మేస్త్రీ మృతి చెందారు. శుక్రవారం శామీ ర్‌పేట మండలం తూంకుంట (మున్సిపాల్టీ) పరిధిలో నివాసం ఉంటున్న మేస్త్రీ పనికి వెళ్లి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం తూంకుంటలో నివాసం ఉంటున్న పెండ దుర్యోధనరావు (30) భవన నిర్మాణంకు మేస్త్రి పనికి వెళ్లి పై అంతస్తులో చిప్పింగ్ చేస్తుండగ తనకి ఫిట్స్ వచ్చి పై అంత స్థులో పనిచేస్తూ కిందప డిపోయి నట్లు, ఎడమ కన్ను దగ్గర రక్తగాయం అయి ము క్కు నుంచి రక్తం కారి సృహ కోల్పోయి ఉండ గ,తన తోటి పనివారు సమాచారాన్ని కుటుంబ సభ్యులకు అందించి వెంటనే అతన్ని ఆర్‌విఎం హాస్పి టల్ కు చికిత్స నిమి త్తం తరలించినట్లు తెలిపారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు ధుర్యోద నరావు భార్య పెండ నాగమణి పోలీ సులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు పాలకవర్గం సన్మానం

కమిషనర్ సాబేర్‌అలీని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, వైస్ చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు

ఘట్‌కేసర్, జూలై 21, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎండి.సాబేర్ అలీని పాలకవర్గం శుక్రవారం సన్మానించింది. తుర్కయంజాల్ నుంచి బదిలీపై వచ్చిన ఆయనకు చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్ ఆధ్వ ర్యంలో పాలకవర్గ సభ్యులు స్వాగతం పలుకుతూ పరిచయం చేసుకు న్నారు. ఈసందర్భంగా కమీషనర్‌ను శాలువాతో సన్మాని ంచి పూల మొక్కను అందజేశారు. మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి పనులకు నిధుల కేటాయించేందుకు కమీషనర్ సహకరిం చాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మర్రి అంజిరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులుగౌడ్, కొమ్మిడి అనురాధ, బర్ల శశికళ, కడుపొల్ల మల్లేశ్, మేకల పద్మారావు, షేక్‌జహంగీర్, బత్తుల నరేశ్‌యాదవ్, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, నాయకులు పల్లె విజయ్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

తాండూరు రైల్వేస్టేషన్‌లో వృద్ధుడు హల్‌చల్ .!

- ట్రైన్ ఇంజన్‌పైకి ఎక్కి హై ఓల్టేజ వైర్‌ను పట్టుకునే యత్నం
- ఇంజన్ ముందుకు కదలడంతో తప్పిన ప్రమాదం

తాండూరు, జూలై 21, ప్రభాతవార్త:
వికారాబాద్ జిల్లా తాండూరు రైల్వేస్టేషన్లఓ ఓ వృద్ధుడు హాల్ చల్ చేశాడు. అగి ఉన్న ట్రైన్ ఇంజన్‌పైకి ఎక్కి హై ఓల్టేజీ వైర్‌ను పట్టుకు నేందకు యత్నించాడు. ట్రైన్ ఇంజన్ ముందకు కదలడంతో కిందపడి గాయాలపాలయ్యాడు. తృటిలో పెను ప్రమాదం తప్పింది. ప్రాణాపా యం నుండి బయటపడటంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. అయితే వృద్ధుడికి మతి స్థిమితం సరిగ్గా లేదని రైల్వే పోలీసులు గుర్తించారు. ఈ సంఘటన తాండూరులో తీవ్ర కలకలం రేపింది. ఇందుకు సంబంధించి స్థానికులు, రైల్వే పోలీసులు తెలిపిన వివరిల ప్రకారం .. కార్ణటక రాష్ట్రం కల్లూరు గ్రామానికి చెందిన చంద్రశేఖర్ (60) అనే వృద్ధుడు మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో శుక్రవారం సాయంత్రం తాండూరు రైల్వే స్టేషన్‌లో ఆగిఉన్న హుస్సేన్ సాగర్ రైలు ఇంజన్‌పైకి ఎక్కాడు. ఇంటజన్ పైభాగంలో వైలాడుతున్నహై ఓల్టేజీ వైర్లలో ఒకదానికి పట్టుకునే ప్రయత్నం చేశాడు. స్థానికులు గమనించి వారించారు. అయితే, హై ఓల్టేజీ వైరు తాకితాకటనట్టుగా ఇంతలో ట్రైన్ ముందకు కదలడంతో ట్రైన్ ఇంజన్‌పై నుండి కిందపడి తీవ్రగాయాలపాలయ్యాడు. వృద్ధుడికి ప్రాణాపాయం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గాయాలపాలైన వృద్ధుడిని రైల్వే పోలీసులు చికిత్స నిమిత్తం తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసు పత్రికి తరలించారు.

ట్రైన్ ఇంజన్‌పైకి ఎక్కిన వృద్ధుడు.

ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచాలి

- ఫరూఖ్‌నగర్ ఎంపిపి ఖాజాఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి
- వ్యవయాసాధికారులతో సమీక్ష సమావేశం

వ్యవసాయాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీలు.

షాద్‌నగర్, జూలై 21, (ప్రభాతవార్త) :
మండల పరిధిలోని రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన పెంచాలని ఫరూఖ్‌నగర్ ఎంపీపీ ఖాజాఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డిలు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ ఖాజాఇద్రీస్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డిల ఆధ్వర్యంలో మండల వ్యవసాయా ధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 5500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేయడానికి సబ్సిడీ మంజూరైందని అందులో షాద్‌నగర్ నియో జకవర్గానికి 1500 ఎకరాల సబ్సిడీ రావడం జరిగిందని వారు వివరించారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తే ఒక్కో మొక్కకు రూ.20 డీడీ చెల్లిస్తే రైతు లకు 90 శాతం సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వడంతో పాటు సంవత్సరానికి రూ.4400 నిర్వహణ ఖర్చు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల రైతు లు సంబంధిత వ్యవసాయ, ఉద్యానవన అధికారులను సంప్రదించాలని వా రు సూచించారు. అయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు వస్తాయని, రైతు లు ఈ విషయాన్ని గమనించి ఆయిల్ ఫామ్ సాగు వైపు ఆలోచించాలని వా రు కోరారు. అదేవిధంగా అధికారులు సహితం ఈ సాగుపై రైతులకు మరిం త అవగాహన కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూక్‌నగర్ మండల వ్యవసాయ అధికారి నిశాంత్‌కుమార్, ఉద్యానవన అధికారిని ఉషా రాణి, ఏపీఓ అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

కొత్త ఓటర్ల నమోదు,మార్పులపై అవగాహన

శామీర్‌పేట మండల కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన బిఎల్‌ఓల సమావేశంలో పాల్గొన్న తహసీల్దార్లు సత్యనారాయణ, వాణిరెడ్డి, తదితరుల దృశ్యం

-ఇంటింటి సర్వే కోసం బిఎల్‌ఓలకు సమావేశం
-పాల్గొన్న రెండు మండలాల తహసీల్దార్లు

శామీర్‌పేట, జూలై 21, ప్రభాతవార్త
కొత్త ఓటర్ల నమోదు, సవరణలు, చేర్పులు,మార్పులపై బిఎల్‌ఓలు ఇంటింటి సర్వేలు నిర్వహించటానికి సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. శుక్రవారం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల, తూంకుంట మున్సిపాల్టీల పరి ధిలోని బిఎల్‌ఓలకు (మాస్టర్ శిక్షణ) అవగాహన సమావేశంను నిర్వహించా రు. శామీర్‌పేట మండల ఎఇఆర్‌ఓ (తహసీల్దార్) సత్యనారాయణ, మూడు చింతలపల్లి మండల ఎఇఆర్‌ఓ (తహసీల్దార్) వాణిరెడ్డిలు పాల్గొన్నారు. తూం కుంట మున్సిపల్ (కమిషనర్) ఎఇఆర్‌ఓ పాల్గొనలేదు. దేవరయాంజాల్‌లో సమస్య ఉన్నందున పాల్గొన లేదని సమాచారం. బిఎల్‌ఓలకు ఎఎల్‌ఎం టిఓస్ ఓటర్ల నమోదు, సవరణలు, చేర్పులు,మార్పులపై ఇంటింటికి వెళ్లి సర్వే చేయటానికి సూచనలు,సలహాలు ఇచ్చి అవగాహన కల్పించారు. అయి తే శామీర్‌పేట మండల బిఎల్‌ఓలకు గురువారం నిర్వహించగ దీనికి హాజరు కానివారు రెండవ రోజున మూడుచింతలపల్లి మండలం, తూంకుంట మున్సి పాల్టీ వారితో పాటు బిఎల్‌ఓలు పాల్గొన్నారు. 18సంవత్సరాలు నిండిన వారు 1అక్టోబరు2023నాటికి కొత్త ఓటరుగా నమోదు చేసుకోవటం జరుగు తుందని అన్నారు. అదే విధంగ ఓటర్ల చేర్పులు,మార్పులు, తొలగింపుల గుర్తింపు వంటి వాటిపై ఫారం 6,7,8లపై బిఎల్‌ఓలకు అవగాహన కల్పించా రు. ఇంటింటా బిఎల్‌ఓలు పర్యటించి సక్రమంగ నిబంధనల ప్రకారం సర్వే పూర్తి చేసి కొత్త ఓటర్ల నమోదు, సవరణలు, చేర్పులు,మార్పులు వంట

జగ్గంగూడ,సంపన్‌బోల్ గ్రామాల్లో వర్షాలతో రెండు ఇళ్లు కూలిన వైనం

జగ్గంగూడలో వర్షాలతో ఇళ్లు కూలటం,శిథిలావస్తలో ఉన్న కొంత భాగం దృశ్యం

సంపన్‌బోల్‌లో వర్షాలతో కూలిన ఇంటి దృశ్యం,సందర్శించిన రెవెన్యూ గిర్దావర్‌ల దృశ్యం

శామీర్‌పేట, జూలై 21, ప్రభాతవార్త

కురుస్తున్న భారీ వర్షాలతో జగ్గంగూడ,సంపన్‌బోల్ గ్రామాల్లో రెండు ఇల్లు కూలటంతో ఆ ఇళ్లలో నివసిస్తున్న వారిని స్కూల్స్ సురక్షతం కోసం ఉండ టానికి అవకాశం కల్పించారు. శుక్రవారం ఉదయం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలో ఒకటి, సంపన్‌బోల్‌లో ఒకటి ఇళ్లు వర్షాలతో కూలినట్లు వారిని ప్రస్తుతం సురక్షితంగ ఉండటానికి స్థానిక స్కూల్స్‌లో ఉండటానికి ఏర్పాట్లు చేశారు. మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ వా ణిరెడ్డి సూచనల మేరకు మండల గిర్దావర్ సందర్శించి పరిశీలించి తగు ఏర్పాట్లు చేశారు. శిథిలావస్తలో ఉన్న ఆ ఇళ్లను వదిలి ఆ కుటుంబాల వారు ప్రస్తుతం మరోచోట ఉండటం అత్యవసరం అని భావించి స్కూల్‌లో ఉండే లా ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత అధి కారులు చర్యలు చేపట్టారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండ ఉండటానికి అధికారులు చర్యలు చేపట్టారు. ప్రమాదాలు జరగకుండ ఉండటానికి ముం దస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే ప్ర జాప్రతినిధులకు, అధికారులకు శిథిలావస్తలో ఉన్న ఇళ్లను గుర్తించి ప్రత్యా మ్నాయ చర్యలు తీసుకోవాలని సూచించారు.

వ్యాపారాల్లో నైపుణ్యాభివృద్ధి, సాంకేతికపై అవగాహన

ఏయూలో జరిగిన ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

ఘట్‌కేసర్, జూలై 21, ప్రభాతవార్త:

కలప ప్రాసెసింగ్ సాంకేతిక విద్యపై అవగాహన కల్గి వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవాలని బెల్లంపల్లి శాసనభ్యులు దుర్గం చిన్నయ్య అన్నారు. ఘట్‌కేస ర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో డిఎస్‌టి /సీడ్/ఎస్‌సిఎస్‌పి/ఎస్‌టిఐ నిధులతో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు ప్రారంభో త్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంచిర్యాల్ జిల్లా ఎస్‌సీ కేటగిరి కోసం ప్రోగ్రామబుల్ ఫుడ్ ప్రాసెసింగ్ టూల్‌పై సాంకేతిక విద్య, సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడం, ఎస్‌సీ జనాభా ఉపాధిని మెరుగుపరచడం, జిల్లాలో స్టార్టప్‌ల పెంపకం కోసం బలమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడం కోసం ప్రాజెక్టును రూపొందించారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యతో పాటు యుగాంతర్ ఎన్‌జీఓ సీజీఓ తేజస్విని మాడభూషి, ఏ యూ సీఈఓ నీలిమలు పాల్గొని ప్రారంభించారు. సైన్స్ అండ్ టెక్నాలజీ ఆర్థిక సహకారంతో మంచిర్యాల్ జిల్లాకు చెందిన ఎస్‌సీ వర్గానికి ఆధునాతన ట్రేడ్‌లలో నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఇక్కడ కలప ఫుడ్ ప్రాసెసింగ్ సాంకేతిక విద్యపై అవగాహన కల్పించను న్నారు. మంచిర్యాల్ జిల్లాకు చెందిన వందమందికి పైగా ప్రాజెక్టు లబ్దిదారు లకు ఉద్దేశించి వారు ప్రసంగించారు. ప్రాజెక్టును సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డి.హరిప్రియ, కోప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఎస్.సతీష్‌కుమారన్‌లను ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో ఏయూ పరీక్షల విభాగం డీన్ ప్రొఫెసర్ ముత్తారెడ్డి, ఎస్‌ఓఈ డీన్ వి.విజయ్‌కు మార్, ఆర్‌అండ్‌డి డీన్ ఎస్.సతీష్‌కుమారన్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్‌భారత్‌లో రూ.5 లక్షల ఉచిత వైద్యం

-మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలపై ఎంపిపి ఖండన

ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, జూలై 21, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్‌భారత్ పథకంలో రోగులకు రూ.5లక్షల విలువైన ఉచిత వైద్యం అందుతుందని ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో శుక్రవారం ఆయన మాట్లాడు తూ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ఆరోగ్యశ్రీపై 2 లక్షల నుంచి 5 లక్షల వరకు ఉచిత వైద్యం పెంచుతున్నట్లు ప్రకటించడంపై ఆయన ఖండిం చారు. 28 రాష్ట్రాల్లో కేంద్రం ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించాలని ప్రణాళిక ప్రవేశపెట్టారని ఐదు లక్షల వరకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేసుకోవచ్చని ఆయుష్మాన్‌భారత్ పథకాన్ని తీసుకువచ్చారని, తెలంగాణ ప్రభుత్వం అమలు చేయకుండా ఇప్పుడు ప్రజలను మోసం చేసేందుకు ఆరో గ్యశ్రీని పెంచుతున్నామని మంత్రి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలుగా చెప్పుకోవడం సిగ్గు చేటని ఆయన ఎద్దే వా చేశారు. దళితబంధు, ఎస్‌టీ బంధు, బీసీ బంధు పథకాలను వంద శా తం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండలంలో గతంలో మైనారిటీలు 262 మంది ధరఖాస్తు చేసుకోగా ఒక్కరికి మాత్రమే సబ్సీడీ ఇచ్చారని, మేడ్చల్ నియోజకవర్గంలో మంత్రి మల్లారెడ్డి అన్ని బంధు పథకాలను వంద శాతం ఇస్తే పాలాభిషేకం చేస్తామని ఆయన సవాల్ విసిరారు. ఎన్నికల సమయంలో కొత్త పథకాలను తెచ్చి ప్రజలను మోసం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి నుంచి ప్రయత్నిస్తుందని ప్రజలు నమ్మేస్థితిలో లేరని ఆయన స్పష్టం చేశారు.

(ఘట్‌కేసర్-ప్రభాతవార్త)
ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సాబేర్‌అలీని శుక్రవారం సన్మానిస్తున్న జామియా, మహమ్మదియా మస్జీదుల కమిటీల సభ్యులు, మైనారిటీ నాయకులు

పాత ఇళ్లల్లో ప్రజలు ఉండొద్దు : ఎమ్మెల్యే

మెదక్ అర్బన్, జూలై 21 ప్రభాతవార్త:

మెదక్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యం లో పాత ఇండ్లల్లో ప్రజలు ఉండవద్దని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలో సుడిగాలి పర్యటనచేసి నూతనం గా నిర్మిస్తున్న కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలిన ఇండ్ల వద్ద తక్షణ చర్యలు చేపడుతూ ఇండ్లు నిర్మించుకోవడానికి మూడు లక్షలరూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. భారీ వర్షాలు పడు తున్న నేపథ్యంలో చెరువుల కట్టలు తెగే అవకాశం ఉన్నందున ఇరిగేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాలతో అక్కడక్కడా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిందని, ఎప్పటికప్పుడు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్షించి పర్య వేక్షణ చేస్తూ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గంలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా తక్షణమే స్పందిస్తూ పాలకవర్గం ప్రజాప్రతినిధులు తిరుగుతూ సహాయక చర్యలు చేపడుతున్నారని తెలిపారు. మెదక్ పట్టణంలో ఎంఎన్ కెనాల్ పొం గడం వల్ల కొన్ని కాలనీల్లోకి నీళ్లు వచ్చాయని, అగ్ని మాపక సిబ్బంది సహాయ సహకారాలు తీసుకొని రోడ్డుపైకి నీళ్లు రాకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అవసరం ఉన్నచోట రోడ్ల మరమ్మ తులు, డ్రైనేజీలను నిర్మించాలని అధికారులకు ఆదే శాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లి కార్జున్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, హవేళి ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షులు సీహెచ్. శ్రీనివాస్‌రెడ్డి,నాయకులు రాగి అశోక్, శ్రీధర్‌యాదవ్, సాయిరాం, పడాల సతీష్, గంజి నవీన్ ఉన్నారు.

ప్రజల అవస్తలు పట్టని పాలకులు

టిపిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ

మెదక్ మున్సిపాలిటీ, జూలై 21 ప్రభాతవార్త : మెదక్‌లో అభివృద్ధి బురద కుంటలా తయారైందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి నూతన కలెక్టరేట్, డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా జోరు వానలు అక్కడి పరిస్థితులను తెలుసుకున్న ఆయన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాలన తీరుపై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజలు బురదకుటంల్లో అవస్థలు పడుతుంటే ఎమ్మెల్యే మాత్రం కాసుల వేటలో లీనమ య్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ నిర్మాణం లోపభూయిష్టంగా ఉందని, లోతట్టు ప్రాంతాల్లో కలెక్టరేట్ నిర్మించడం ద్వారా తీవ్ర సమ స్యలు తలెత్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చుట్టూరా నీరు చేరడంతో కలెక్టరేట్ భవనం ద్వీక పల్పంలా మారిందన్నారు. కాలనీలసమస్యలు గాలికి వదిలేసారని మండిపడ్డారు. ప్రజలు మెదక్ పట్టణంలో ఎదుర్కొంటున్న సమస్యలు తొమ్మిదేళ్లుగా పడకేసాయన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం లేక డబుల్ బెడ్‌రూం కాలనీ వాసులు ఎదుర్కుంటున్న సమస్యలు వర్ణనాతీతమని ఆయన ఆందోళన

డబుల్ బెడ్‌రూం ఇళ్ల మధ్యలో నిలిచిన వర్షపు నీటిని పరిశీలిస్తున్న బాలకృష్ణ

వ్యక్తం చేశారు. మౌలిక సదుపాయల కల్పనలో పాలకులు విఫలమయ్యారని ఆయన విమర్శిం చారు. కార్యక్రమంలో మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు మొహమ్మద్ హఫీజ్ మొల్సాబ్, కౌన్సిలర్ రాజలింగం, మాజీ కౌన్సిలర్ విక్రమ్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ షేక్ సల్మాన్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు సంజీవ్,నాగిరెడ్డి, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, జకారియా, భిక్షపతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పాటుకు ఆవు మృతి

మృతి చెందిన ఆవు

హుస్నాబాద్(కోహెడ), జూలై 21, ప్రభాతవార్త : పిడుగుపాటుకు పాడిఆవు మృతి చెందిన సంఘటన కోహెడ మండ లం సముద్రాల గ్రామంలో జరి గింది. ఈ సంఘటనకు సంబం ధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు పరకాల హరీష్‌కుమార్ గురువారం సాయంత్రం వ్యవ సాయ పొలం వద్ద కట్టివేసిన ఆవు రాత్రి కురిసిన వర్షంలో పిడుగుపడి అక్కడికక్కడే మృతి చెందింది. పాలిచ్చే ఆవు మృతి చెందడంతో రైతుకు సుమారు రూ. 80 వేల నష్టం వాటిల్లి ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో రైతు హరీష్ కన్నీరు, మున్నీరవుతున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక పంపి నష్ట పోయిన తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నారు.

117వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు

రామాయంపేటలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న జేఏసీ నాయకులు

రామాయంపేట, జూలై 21, ప్రభాతవార్త: రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నేటికి 117వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రామాయంపేట యువత మరియు వ్యాపారస్తులు, రాజకీయాలోకి రావాలని జేఏసీ నాయకులు కోరారు. లేదంటే ఎవరో నాయకులు వారి సోంత ఆలోచన మేరకు చేసిన పనులు మనకు నచ్చిన, నచ్చకపోయిన వాటితో జీవితం సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, రామాయంపేట పట్టణ అభివృద్ధికి ఆటంకంగానే నిలుస్తుందన్నారు. రామాయంపేట అభివృద్ధి చెందాలంటే యుకులందరూ రాజకీయాలలోకి రావాలని, పట్టణ అభివృద్ధి కొరకు చేస్తున్న ఏ ఉద్యమానికైనా, ఎటువంటి కార్యక్రమంలో అయినా పాల్గోనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎంపిపి, జడ్‌పిటిసి

శివ్వంపేట, జూలై 21 ప్రభాతవార్త: నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్తలు శుక్రవారం వేరు వేరుగా ఏర్పాటు చేసిన సమావేశంలో సూచించారు. వర్షాలు వరుసగా కురుస్తున్న నేపథ్యంలో శిథిలవాస్థ ఇళ్లలో నివాసం ఉంటున్న ప్రజలు ప్రత్యామ్నాయంగా సురక్షిత ప్రాంతాల్లోని ఇళ్లలోని మారాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. వర్షాల నష్టపోయిన నివాస గృహాలను నమోదు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని, తద్వారా వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలకు న్యాయం జరుగుతుందని హరికృష్ణ, మహేష్‌గుప్తలు అభిప్రాయపడ్డారు. భారీ వర్షాల వల్ల ఎవరూ అధైర్య పడవద్దని, తాము కూడా పూర్తి సహకారం అందిస్తామని, వివిధ శాఖల అధికారులు కూడా అందుబాటులో ఉంటారని వారు అన్నారు. తడిసిన విద్యుత్ స్తంభాలు, మీటర్లను ముట్టుకోవద్దని, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమీక్షలు జరిపి ఎలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. వర్షాల వల్ల ఇబ్బందులు జరిగితే తహశీల్దార్‌తో పాటు తమకు సమాచారం ఇవ్వాలని హరికృష్ణ, మహేష్‌గుప్తల అన్ని గ్రామాల ప్రజలకు సూచించారు.

అన్ని రంగాలలో విఫలమైన ప్రభుత్వం

చిన్నశంకరంపేట, జూలై 21, ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు జనగామ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రెండు పడుక గదులు అందించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని, రంగారెడ్డి జిల్లా బాట సింగారంలోని రెండు పడుకగదుల ఇండ్లను పరిశీలించడానికి వెళ్తున్న భాజాపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని అడ్డుకొని అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. రెండు పడక గదులకు కేంద్ర ప్రభుత్వం నిధులతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు నిధులను అందించినప్పటికి నిర్మాణాలను సరిగ్గా నిర్మించక లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ విఫల ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.

నూతన రేషన్ షాప్‌ను ప్రారంభించిన ఎంపిపి

రేషన్ షాప్‌ను ప్రారంభిస్తున్న ఎంపిపి మానస సుభాష్

హుస్నాబాద్, జూలై 21, ప్రభాతవార్త: మండలంలోని బల్లునాయక్‌తండా లో శుక్రవారం నూతన రేషన్‌షాప్‌ను ఎంపిపి లకావత్ మానససుభాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్దిదారులకు డీలర్ అందుబాటులో ఉంటూ ప్రతీ నెల సరుకులు క్రమం తప్పకుండా పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డి, సర్పంచ్ ఇస్లావత్ రజిత, కోఆప్షన్ సభ్యులు సలీం, ఉపసర్పంచ్ జవహర్‌లాల్, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు గంగారపు చేతన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

చిన్నశంకరంపేట, జూలై 21, ప్రభాతవార్త: మండల పరిధి మిర్జాపల్లి గ్రామానికి చెందిన గణేష్ కొన్ని రోజుల క్రితం అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న జాల లక్ష్మయ్య మెమోరియల్ ట్రస్టు చైర్మన్ సాయిబాబ శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వే ఆర్థిక సహాయాన్ని అందించారు.

రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన బిఆర్ఎస్ నేతలు

జగదేవపూర్, జూలై 21,ప్రభాతవార్త: రాష్ట్ర గిడ్డంకుల కార్పొరేషన్ చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వేద రజినిసాయిచంద్‌ను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ యూత్‌వింగ్ నాయకులు ఆలేటి సంతోష్‌రెడ్డి హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసేవారికి అండగా నిలుస్తున్నారన్నారు. పార్టీ కోసం సాయిచంద్ చేసిన సేవలు మరిచి పోలేనివన్నారు. ఆయన మృతి రాష్ట్రానికి తీరని లోటన్నారు.

మణిపూర్ అరాచకాలకు ప్రధాని, హోంమంత్రి బాధ్యత వహించాలి

-రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ కార్యదర్శి సర్ధార్‌ఖాన్

గజ్వేల్, జూలై 21, ప్రభాతవార్త : బిజెపి పాలిత రాష్ట్రమైనే మణిపూర్‌లో జరిగే అరాచకాలకు దేశ ప్రధానమంత్రి మోడీ,హోంమంత్రి అమీత్‌షాలు బాధ్యత వహించాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ కార్యదర్శి సర్ధార్ ఖాన్ డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న అరాచకాల వెనుక పరోక్షంగా బిజెపి మద్దతు ఉందని ఆరోపించారు.శాంతిని నెలకోల్పాల్సిన ప్రధాని ఈ విషయంపై మాట్లాడక పోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, సమీర్, మీర్జా, జమీర్‌బేగ్, బాలు, స్వామి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎసిపి సురేందర్‌రెడ్డికి పూలమొక్కను అందజేస్తున్న మేరుగు మహేష్

ఎసిపిని కలిసిన బిఆర్ఎస్‌వి జిల్లా నేతలు

సిద్దిపేట రూరల్, జూలై 21, ప్రభాతవార్త : సిద్దిపేట ఏసీపీగా నూతనం గా బాధ్యతలు స్వీకరించిన కేతినేని సురేందర్‌రెడ్డిని బిఆర్ఎస్‌వి జిల్లా అధ్య క్షుడు శుక్రవారం ఏసీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నాయకులు పయ్యావుల శ్యామ్‌యాదవ్, రాచకొండ భిక్షపతి, గుజ్జ రాజు, గోవిందారం రవి, బండి శ్రీకాంత్, ఇరుగంటి రమేష్, తప్పట పర్శరాములు, నెల్లుట్ల విజయ్, సందబోయిన రమేష్, భానుచందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

మిరుదొడ్డి, జూలై 21, ప్రభాతవార్త : దుబ్బాక నియోజకవర్గం పరిధిలోని భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన నగరం నాగరాజ్, మహేష్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలుసుకున్న దుబ్బాక నియోజకవర్గ బిఆర్ఎస్ నేత మామిడి మోహన్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఆయన వెంట ఎఎంసి డైరెక్టర్ అభిలాష్, యువజన నాయకులు రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజ నేయులుగౌడ్, హర్షిత్, పవన్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, శ్రీనివాసచారి, రాజు, ప్రశాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మఠం భిక్షపతికి శుభాకాంక్షల వెల్లువ

మఠం భిక్షపతిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఎంపీపీ హరికృష్ణ తదితరులు

శివ్వంపేట, జూలై 21 ప్రభాతవార్త: హైదరాబాద్ నగరంలోని శక్కర్ భవన్‌లో జరిగిన తెలంగాణ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మఠం భిక్షపతిని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, పార్టీ మండల అధ్యక్షులు వై.రమణాగౌడ్, కోశాధికారి బండారి గంగాధర్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. మఠం భిక్షపతిని చైర్మన్‌గా నియమించడం మంచి పరిణామమని వారు కొనియాడారు. ఈ సందర్భంగా మఠం భిక్షపతిని తెలంగాణ ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం పట్ల వారు సిఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, మెదక్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు దుర్గప్పగారి అశోక్‌గౌడ్, రామాంతపూర్ వేణురెడ్డి, సర్పంచులు బాలమణి నరేందర్, బానోత్ సోని రవినాయక్ తదితరులు ఉన్నారు.

ఈవిఎం మిషన్ల పనితీరుపై ఓటర్లకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ అధికారులు

అక్కన్నపేట, జూలై 21, ప్రభాతవార్త : మండలంలోని దొంగల ధర్మారం, మసిరెడ్డితండా, నందారం, పోతారం(జె), రామవరం గ్రామాలలో శుక్రవారం హుస్నాబాద్ గిరిదావర్ సుహాని ఆధ్వర్యంలో ఈవిఎం మిషన్ల పనితీరుతో పాటు ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ ఆదేశాల మేరక ఆర్డీవో బెన్‌షాలోమ్ సూచనలతో వచ్చే ఎన్నికల్లో ఓటర్లు ఓటు హక్కును వినియో గించుకునే తీరును వారికి అర్థమయ్యేలా వివరించడం జరుగుతుందన్నారు.

జలకళ సంతరించుకున్న కూడవెల్లి వాగు

మిరుదొడ్డి, జూలై 21, ప్రభాతవార్త : నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మండలంలో ప్రవహిస్తున్న కూడవెల్లి వాగు నిండుకండలా మారి జలకళ సంతరించుకుంది. కురుస్తున్న వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరదనీటితో మిరుదొడ్డి శివారులో కూడవెల్లి వాగుపై నిర్మించిన పాత బ్రిడ్జి లెవల్‌కు చేరుకొని ఉధృతంగా ప్రవహిస్తుంది. కూడవెల్లి వాగుపై నిర్మించిన అన్ని చెక్‌డ్యాంలను దాటుకుంటూ ఎగువ మానేరు వైపుకు ప్రవ హిస్తుంది. అలాగే మిరుదొడ్డిలోని పెద్ద చెరువుతోపాటు అక్బర్‌పేట- భూం పల్లి మండల పరిధిలోని అయా గ్రామాల్లో ప్రధాన చెరువులు, కుంటల్లోకి నీరు చేరి నిండుకుండలా కనిస్తున్నాయి. కురుస్తున్న వర్షాలతో చెరువులు కుంటలు నిండడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వన్ టౌన్ సిఐగా కృష్ణారెడ్డి బాధ్యతల స్వీకరణ

సిద్దిపేట రూరల్, జూలై 21, ప్రభాతవార్త : సిద్దిపేట పట్టణ వన్ టౌన్ సీఐగా వై.కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా పనిచేసిన భిక్షపతి బదిలీ కాగా ఆయన స్థానంలో మంచిర్యాల జిల్లా లక్స ట్టిపేట సీఐ కృష్ణారెడ్డి వచ్చారు. ఈ మేరకు నూతనంగా వన్ టౌన్ సీఐ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణారెడ్డి సీపీ కార్యాలయంలో సీపీ శ్వేతను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. అనంతరం సీఐ కృష్ణారెడ్డిని అభినందించిన సీపీ శ్వేత వన్ టౌన్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

మోకుదెబ్బ జిల్లా అధ్యక్షుడిగా స్వామిగౌడ్

కొమురవెల్లి, జూలై 21, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా మోకుదెబ్బ రెండో మహాసభలు రాయపోల్ మండలంలోని జిఎల్‌ఆర్ గార్డెన్‌లో నిర్వ హించారు. మహాసభలలో గౌడ కులస్తుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ చేసి అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా మోకుదెబ్బ అధ్యక్షులుగా మండలానికి చెందిన పచ్చి మడ్ల స్వామిగౌడ్, గౌరవాధ్యక్షుడిగా రణం శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి రాజుగౌడ్, కార్యదర్శులుగా కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్, మాదాసు స్వామిగౌడ్, అకుల వెంకటే షంగౌడ్, కోశాధికారిగా నూరి పర్శరాములు గౌడ్, బుడిగే గురువయ్యగౌడ్, కార్యదర్శిగా ముత్యం విజయ్‌కుమార్‌గౌడ్, సలహా దారులుగా పెద్దంకుల శ్రీ

భారీ వర్షానికి పిట్టెలగూడెంలో పశువుల పాక నేలమట్టం

పిట్టెలగూడెంలో వర్షానికి ఆవుల షెడ్డు కూలిన దృశ్యం

నందిగామ జూలై21,ప్రభాతవార్త :

నందిగామ మండలం పిట్టెలగూడెం గ్రామానికి చెందిన గంగిశెట్టి చంద్రయ్యకు చెందిన పశువులపాక భారీ వర్షానికి పూర్తిగా నెలమట్టమైంది.గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో ఆవుల షేడ్డు నాని కూలీపోయిందని రైత గంగిశెట్టి చెన్నయ్య విచారం వ్యక్తం చేశారు.పాడి ఆవుల మేతకు వెళ్లడంతో ప్రమాదం తప్పిందన్నారు.భారీ వర్షానికి మర్రికుంట చెరువు పూర్తిగా నిండి జలకళ వచ్చింది.

నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు షురూ

-ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించిన సర్పంచ్

నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు పూజలు చేస్తున్న సర్పంచ్ రాజు నాయక్,తదితరులు

నందిగామ జూలై21,ప్రభాతవార్త :

నందిగామ మండలం చాకధని గుట్ట తండా నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణ పనులను శుక్రవారం సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ భవనం ప్రధాన ద్వారానికి ఉప సర్పంచ్ విస్లావత్ రాణితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మా తండాలో మా రాజ్యం కళ నేరవేర్చి ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తించిన సి ఎం కెసిఆర్‌కు రుణపడి ఉంటామన్నారు.గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి నిధులు కేటాయించిన ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌కు అభివృద్ధి పనులకు సహకరిస్తున్న జెడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జెట్టావత్ శ్రీను నాయక్,షాద్‌నగర్ ఎఎంసి డైరెక్టర్ విస్లావత్ గోపాల్,బిఆర్ఎస్ నాయకులు,కిషన్ నాయక్,తుల్జానాయక్,జెట్టావత్ కిషన్ నాయక్,తార్య నాయక్,ముడావత్ తులసి రాం నాయక్,జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,సోమ్లా నాయక్, వసంత్,వాసు,తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

తలకొండపల్లి జూలై21,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన పోష మోని నారాయణ మరణించారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 3వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్,వార్డు సభ్యుడు యాదయ్య, దస్తగిరి, భాస్కర్,తిరుపతయ్య,జగన్,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో : మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన నారాయణ యాదవ్ మరణించడంతో ఉప సర్పంచ్ అజీజ్ ద్వారా విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కూన రవి కుమార్,ఎంపిటిసి మల్లేకేడి అంబాజీ,ఉప సర్పంచ్ అజీజ్,గ్రామ స్థులు,గడ్డం రాములు యాదవ్,కటికేల రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారం గ్రామంలో : మండల పరిధిలోని చెన్నారం గ్రామపంచాయతీలోని బోడియ తండాకు చెందిన రాత్లవత్ పాప అనారోగ్యంతో మృతిచెందాడంతో ఈ విషయం తెలుసుకున్న ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 3వేల రూపాయలు అదేవిధంగా సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి 3వేల రూపాయలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాములు,ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్,వార్డు సభ్యులు,రమేష్ నాయక్,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు రాజు,ఈదవ్ రెడ్డి,గోపాల్ రెడ్డి,నరేష్ నాయక్, నరసింహ ,సాయి,రామ్ సింగ్,మల్లేష్, హరిలాల్, పాండు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

తలకొండపల్లి జూలై21,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని సంగాయపల్లి గ్రామానికి చెందిన అంతారం బాలయ్య,అంతారం కుమార్‌ల ఇంటి ఫినిషింగ్ కోసం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా 40 సిమెంట్ బస్తాలను అందజేశారు.ఈ సందర్భంగా బాలయ్య, కుమార్‌లు ఉప్పల వెంకటేష్‌కు దన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు పబ్బ సంపత్ కుమార్, అంతరాం కుమార్,అంతారం బాలయ్య,పబ్బ రమేష్, అజయ్, శ్రీకాంత్,పాల్గొన్నారు.

గట్టుఇప్పలపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలి

నిరహర దీక్ష చేస్తున్న జేఎసి నాయకులు,గ్రామస్థులు

తలకొండపల్లి జూలై21,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేస్తున్న నిరహార దీక్షలు శుక్రవారంతో 19వ రోజుకు చేరుకున్నాయి.ఈ దీక్షలో మాజీ సర్పంచ్ జంగమ్మ మైసయ్య,దామోదర్, బాలస్వామి,పాండు,కిషన్,వాల్మీకి,నరసింహ,ఆంజనేయులు,ముత్యాలు,నక్క,మోహన్ ,నాగయ్య,పాల్గొని గట్టుఇప్పలపల్లిని మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దేశముని రాములు,పవన్ వాల్మీకి,ఈదగయ్య,అంజయ్య,జంగయ్య,శీను,రాములు,జంగయ్య ,జేఎసి నాయకులు,గ్రామస్థులు,పాల్గొన్నారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సు

తాండూరు టౌన్21,ప్రభాతవార్త : అరుణాచలానికి ప్రత్యేక బస్సు నడపునున్నట్లు డిపో మేనేజర్ సమత తెలియజేశారు.శుక్రవారం డిపో మేనేజర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ...ఆగస్టు 1వ తేదిన పౌర్ణమి సందర్భంగా హైదరాబాద్ డిపో వారిచే ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడుపుతున్నట్లు అరుణాచలానికి వేళ్లే వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

25న మండల సర్వ సభ్య సమావేశం

శంకర్‌పల్లి, జూలై 21 ప్రభాతవార్త: ఈ నెల 25వ తేదీన శంకర్ పల్లి మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో వెంకయ్య తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు సకాలంలో పాల్గొని సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బీఆర్ఎస్‌కు వచ్చే ఎన్నికల్లో సరైన గుణపాఠం

-టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్

జిల్లెడు చౌదరిగూడ, జులై 21,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం భరతం పట్టెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో వారికి సరైన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలు తీవ్ర ఇబ్బందుతు ఎదుర్కోంటున్నారని అన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలతో సతమతమవుతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆధరించి అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలో ఉంటే కష్టాలు దూరమవుతాయని ఆయన పెర్కొన్నారు.

కర్గే జన్మదిన వేడుకలు : జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే జన్మదిన వేడుకలను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ కెక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగానే మండల కేంద్రానికి చెందిన ఉమాదేవి భర్త రాములు ప్రమాదంలలో కాలు విరిగి ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న శంకర్ ఆర్థిక సహాయంగా రూ. 20వేలు అందజేశాడు,

పంచాయితీ కార్యదర్శులకు ఆర్థిక సహాయం

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పంచాయితీ కార్మికులు గత కొన్ని రోజులుగా తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ధర్నా

సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ధర్నాకు మద్దుతు తెలిపారు. గత కొన్ని నెలల నుంచి తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, జీతాలు కూగ సరిగ్గా ఇవ్వడం లేదని వారు పెర్కోన్నారు. ఈ సందర్భంగా తమ వంతు సహాయంగా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని వీర్లపల్లి శంకర్ పంచాయితీ కార్మికులకు అందజేశారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించిన శంకర్

జిల్లెడు చౌదరిగూడ మండలంలో దల కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాంను శుక్రవవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను అందిస్తున్నార లేదా అనే విషయాలను ఆయన తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు, కృష్ణారెడ్డి, మహిళ అధ్యక్ష/రాలు పిట్ట రజిత, బీసి సెల్ మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాయులు, ఎజాజ్ ఆలీ, అంనేయులు, వెంకట్‌రెడ్డి, ధామోదర్, సలీం, హాసన్, .జిత్తెందర్‌రెడ్డి, జంగయ్య, లింగం, శ్రీను పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండేది కాంగ్రెస్ పార్టీనే

-చేవెళ్ల నియోజకవర్గ సీనియర్ నాయకుడు సున్నపు వసంతం

చేవెళ్ల ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న చేవెళ్ల నియోజకవర్గ సీనియర్ నాయకుడు సున్నపు వసంతం

చేవెళ్ల, జూలై 21, ప్రభాతవార్త

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేది కేవలం కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని చేవెళ్ల నియోజకవర్గ సీనియర్ నాయకుడు సున్నపు వసంతం అన్నారు.కాంగ్రెస్ పార్టీ జాయతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదినంను పురస్కరించుకుని శుక్రవారం చేవెళ్ల ప్రభుత్వ అసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ సీనియర్ నాయకుడు సున్నపు వసంతం మాట్లాడుతూ..త ఏ కార్యకమమైన పేదలకు ఎదో విధంగా అందుబాటులో ఉంది సేవలు చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే అలవాటన్నారు. పుట్టిన రోజు కాని, మరణించిన రోజు కాని పేదలకు ఏదో సహాయం చేయడం అనావాయితీగా ఉందన్నారు. సాద్యమైనంత వరకు పేదలకు అందుబాటులో ఉండి సేవలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాద్యక్షుడు ఆగిరెడ్డి,జిల్లా కార్యదర్శులు మహేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి రాములు, చేవెళ్ల మండల అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకారం సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, గుండాల సహకార సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి,జిల్లా పార్టీ కార్యదర్శులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, పెంటయ్యగౌడ్, చేవెళ్ల సర్పంచ్ శైలజ, ఉప సర్పంచ్ గంగి యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సుశాంత్, చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ అద్యక్షుడు మద్దేల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాటి దామోదర్‌ర్డె, మల్గారి మల్లారెడ్డి, పైండ్ల మధుసూదన్‌రెడ్డి,పాండు యాదవ్,వినోద్‌గౌడ్, చేవెళ్ల పట్టణ అద్యక్షుడు బండారి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశం

రాష్ట్ర అధ్యక్షుడి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న జిల్లా అధ్యక్షులు

కొడంగల్,జూలై 21ప్రభాతవార్త

మాల మహానాడు వికారాబాద్ జిల్లా అద్యక్షులుగా కొడంగల్‌కు చెందిన మాల వెంకటేశం నియమించారు.ఈ మేరకు శుక్రవారం మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన మాల మహానాడు సమావేశంలో తెలంగాణా మాల మహానాడు రాష్ట్ర అద్యక్షులు మంత్రి నరసింహయ్య చేతుల మీదుగా జిల్లా అద్యక్షుడిగా నియామకం పత్రాన్ని అందుకున్నట్లు వెంకటేశం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మాలల హక్కుల సాధనతో పాటు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.జిల్లా అద్యక్షుడిగా తనను ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర అద్యక్షుడికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సీఐ

ఘటకేసర్, జూలై 21, ప్రభాతవార్త: ఎడతెలిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వరదనీటి ప్రవాహం పెరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి తెలిపారు. రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం ఆయన మండలంలోని పలు చెరువులు, వాగులను పరిశీలించారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ సమీపంలోని మూసీనదిని ఆయన వంతెన మీద నుంచి చూసి వరద ఉధృతిని పరిశీలించారు. ఎదులాబాద్ లక్ష్మి నారాయణ చెరువు (మినిట్యాంక్‌బండ్), ఎరుమల్లెవాగు, చెట్టేరుకుంటలను పరిశీలించి వరదనీటిని చూసారు. ఈసందర్భంగా సీఐ మహే ందర్‌రెడ్డి మాట్లాడుతూ చెరువులు, వాగుల్లో ఈతకు వెళ్లకూడదని, అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రాకూడదని తెలిపారు. పాత ఇళ్లు శిధిలా వస్థలో ఉంటే అందులో ఉండ కూడదని వానకు తడిసి కూలీపోయే ప్రమాదం ఉందన్నారు. చిన్న పిల్లలను బయటకు రానివ్వకూడదని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, ప్రజలకు ఏలాంటి అత్యవసర పరిస్థితి వచ్చినా ఘట్‌కేసర పోలీసులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైనపుడు 100 డయల్, పోలీ స్‌స్టేషన్ నంబర్ 871266 2705కు పోన్ చేయవచ్చని సీఐ నంబర్ 87126621782 కు ఎల్లప్పుడూ డయల్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన తెలియజేశారు.

కాంగ్రెస్ పార్టీ మండలం వర్కింగ్ అధ్యక్షుడిగా శ్రీకాంత్‌రెడ్డి

చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షుడుగా జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డికి నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

చేవెళ్ల, జూలై 21, ప్రభాతవార్త

చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అద్యక్షుడుగా జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికయ్యరు.శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి చేవెళ్ల గ్రామానికి చేందిన జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డికి చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అద్యక్షుడుగా ఎంపిక చేసినట్లు నియామక పత్రాన్ని అందజేశారు. చేవెళ్ల మండలంలో పార్టీని మంరిత పటిష్టంగా తయారు చేస్తామని నూతనంగా ఎన్నికైన చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్‌అద్యక్షుడు జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పార్టీ పటిష్టతకు తనకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ సీనియర్ నాయకుడు సున్నపు వసంతం, టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాద్యక్షుడు ఆగిరెడ్డి,జిల్లా కార్యదర్శులు మహేశ్వర్‌రెడ్డి, కార్యదర్శి రాములు, చేవెళ్ల మండల అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకారం సంఘం చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, గుండాల సహకార సంఘం చైర్మన్ బుచ్చిరెడ్డి,జిల్లా పార్టీ కార్యదర్శులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, పెంటయ్యగౌడ్, చేవెళ్ల సర్పంచ్ శైలజ, ఉప సర్పంచ్ గంగి యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి సుశాంత్, చేవెళ్ల మండల యువజన కాంగ్రెస్ అద్యక్షుడు మద్దేల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాటి దామోదర్‌రెడ్డి, మల్గారి మల్లారెడ్డి, పైండ్ల మధుసూదన్‌రెడ్డి,పాండు యాదవ్,వినోద్‌గౌడ్, చేవెళ్ల పట్టణ అద్యక్షుడు బండారి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల బాలికల పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

విద్యుత్ షార్టుసర్క్యూట్ జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

మొయినాబాద్, జూలై 21 ప్రభాతవార్త:

మొయినాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, వసతి గృహం సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు బేగరి అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. వసతి గృహంలో విద్యుత్ షార్టుసర్క్యూట్ జరిగిన ప్రదేశాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. విద్యుత్ షార్టుసర్క్యూట్ వల్ల విద్యార్థులు బయటకు పరుగులు తీసినా వారి తల్లిదండ్రులకు సమాచారం అందించలేదని మండిపడ్డారు. హాస్టల్ భవనం సరిపోక విద్యార్థినులు ఇబ్బందులు ఎదర్కొంటున్నారని అన్నారు. వర్షం వల్ల గదుల్లోకి నీరు వస్తోందని, కొత్త భవనం నిర్మించి విద్యార్థులను అక్కడి తరలించాలని అన్నారు. హాస్టల్ సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయి గణేష్, విగ్నేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- శంకర్‌పల్లి ఎంపిడివో వెంకయ్య



మండలంలోని పొద్దుటూరు, పిల్లిగుండ్ల, మోకిల గ్రామాలో మురికి కాలువలను జెసిబిలతో శుభ్రం చేయించి, రోడ్డు పక్కన పెరిగిన గడ్డి తదితర చెట్లను తొలగింప చేసిన ఎంపిడివో వెంకయ్య తదితరులు

శంకర్‌పల్లి, జూలై 21 ప్రభాతవార్త:

ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శంకర్‌పల్లి ఎంపిడివో వెంకయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని పొద్దుటూరు, పిల్లిగుండ్ల, మోకిల గ్రామాల్లో ఆయన పర్యటించి ఆయా ప్రాంతాలను పరిశీలించారు. మురికి కాలువలను జెసిబిలతో శుభ్రం చేయించారు. రోడ్డు పక్కన పెరిగిన గడ్డి తదితర చెట్లను తొలగించారు. గ్రామాల నుంచి నీరు బయటకు వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఇంకా రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని, రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా పాత ఇండ్లలో ఉంటున్న వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రైతులు పొలాల వద్ద కరెంటు తీగలు, స్థంభాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ గీత, ఏపిఓ నాగభూషణం, పిల్లిగుండ్ల సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హైనా దాడిలో లేగదూడ మృతి

కడ్తాల్,జులై 21 ప్రభాతవార్త :

కడ్తాల్ మండల పరిధిలోని ఎక్వాయిపల్లి గ్రామంలో రైతు చంద్రయ్య తన వ్యవసాయ పొలం వద్ద పశువుల పాకపై హైనా దాడిచేసి లేగదూడను చంపినట్లు రైతు తెలిపారు. ఫారెస్టు అధికారులు హైనాను బంధించాలని రైతులు కోరారు.

తుక్కప్ప హత్య కేసులో ఇద్దరు నిందితుల రిమాండ్

-అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని హతం

ఘట్‌కేసర్, జూలై 21, ప్రభాతవార్త:

మద్యంలో పురుగులమందు కలిపి తాగించి వ్యక్తిని హత్య చేసిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. జూన్ 22న ఘట్‌కేసర్ మున్సిపల్ యంనపేట్ చౌరస్తాలో 55 సంవత్సరాలు కల్గిన గుర్తుతెలియని వ్యక్తి అపస్మారకస్థితిలో పడి ఉన్నట్లు సమాచారం రావడంతో పోలీసులు స్థానిక సామాజిక ఆసుపత్రిలో చికిత్స చేయించి మెరుగై చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రిలో చేర్పించారు. కాగా చికిత్స పొందుతూ గత నెల 24న అతను మృతిచెందగా శవాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. ఈనెల 19న బొప్పరపు బాబు అనే వ్యక్తి మరొకొందరితో కలిసి ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి మృతుడి వివరాలు తెలియజేసి అతన్ని హత్య చేశారని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. మృతుడు సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కార్మికుడు కొత్తగొల్ల తుక్కప్ప అలియాస్ తుకారం (55)గా గుర్తించారు. హత్యకు గురైన తుక్కప్ప రెండోభార్య కొత్తగొల్ల ఈశ్వరమ్మ (40), ఆమె ప్రియుడు ముట్లకుంట శ్రీనివాస్ (35)లు కలిసి మద్యంలో పురుగుల మందు కలిపి తాగించి హత్య చేశారని నిర్ధారించారు. ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రెండు మొబైల్‌ఫోన్లు, పురుగులమందు సీసా, మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. మృతుని భార్య ఈశ్వరమ్మ, అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్‌తో సంవత్సరం క్రితం పరిచయంకాగా సన్నిహితంగా ఉంటుండటంతో వారి మధ్య అక్రమ సంబంధం ఏర్పడింది. ఈవ్యవహారం తుక్కప్పకు తెలువగా ఇద్దరని మందలించి గొడవ పడ్డారు. దీంతో తమ అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని తుక్కప్పను తొలగించేందుకు పథకం రూపొందించుకొని హత్య చేయాలని కుట్ర పన్నారు. తుక్కప్ప పాక్షికంగా పక్షవాతం రోగి కావడంతో హైదరాబాద్‌లో వైద్యునికి చూపించి చికిత్స చేయిస్తామని భార్య ఈశ్వరమ్మ నమ్మించడంతో జూన్ 21న కౌకూర్ దర్గాకు వచ్చి రాత్రి అక్కడే ఉండి మరుసటి రోజు బాబాను కలిశారు. ఘట్‌కేసర్‌లో వైద్యున్ని కలిసి మెరుగైన చికిత్స చేయించాలంటూ బస్సులో ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్‌కు చేరుకున్నారు. వైద్యుడు అందుబాటులో ఉన్నారో తెలుసుకోవడానికి వెళ్తున్నామని తుక్కప్పను బస్టాండ్‌లో వదిలి ఈశ్వరమ్మ, శ్రీనివాస్‌లు సమీపంలోని పురుగుల మందు దుకాణానికి వెళ్లి ఒక క్రిమిసంహారకమందు బాటిల్‌ను కొనుగోలు చేసి వచ్చి వైద్యుడు లేరని చెప్పి తుక్కప్పకు మద్యం తాగే అలవాటు ఉండగా తాగించారు. ఘట్‌కేసర్‌లోని ఓ వైన్స్‌షాపులో బీరు, ఓసీ క్వార్టర్, ప్లాస్టిక్ గ్లాసులు కొనుగోలు చేసిన అనంతరం ముగ్గురు కాలిపడకన యంనపేట్ చౌరస్తా సమీపంలోని బహిరంగ ప్రదేశానికి చేరుకున్నారు. ముగ్గురు కలిసి మద్యం తాగగా పురుగుల మందు కలిసిన గ్లాసును తుక్కప్పకు తాగించారు. అనంతరం వారు యంనంపేట్ చౌరస్తా వద్దకు రాగా తుక్కప్ప అపస్మార కస్థితిలో పడిపోయాడు. దీంతో ఈశ్వరమ్మ, శ్రీనివాస్‌లు అక్కడి నుంచి వెళ్లి పోయారు. పోలీసులు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ తుక్కప్ప మృతి చెందాడని తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసిన సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ అశోక్, ఎఎస్ఐ ఇంద్రారెడ్డి సిబ్బందితో దర్యాప్తు పూర్తి చేసి హత్యకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

అప్పరెడ్డిగూడలో వాగు ప్రవహిస్తుండగా చేపలు పడుతున్న గ్రామస్థులు

. ప్రవహిస్తున్న అయ్యవారిపల్లి వాగు

భారీ వర్షానికి పొంగిపొర్లుతున్న వాగులు

నందిగామ మండలంలో...

నందిగామ జూలై21,ప్రభాతవార్త : గత ఐదు రోజులుగా ఎడతెరిపి ల

పూడూరు మండలం కడ్మూరు వద్ద పొంగుతున్న ఈసీనదీ

వాగును పరిశీలిస్తున్న వడ్ల నందు

పొంగిపొర్లిన వాగులు వంకలు

బొంరాస్‌పేట్ మండలంలో...

బొంరాస్‌పేట్,జూలై21,ప్రభాతవార్త ః బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఏర్పుమళ్ళ గ్రామానికి సమీపంలో ఉన్న కాకరవాణి ప్రాజెక్టు శుక్రవారం అలుగుపారింది.అక్కడి నుండి బొంరాస్ పేట్ చెరువులోకి వెళ్ళే ఏటికాలువకు గండిపడింది దీంతో వరదనీరు వృధగా పోయింది.విషయం తెలుసుకున్న ఎంఆర్ఓ షర్మిల ఆర్ఐ రవీంద్రచారి సమస్యను వివరించగా అయన రెవేన్యూ సిబ్బంది అధ్వర్యంలో తెగిపోయిన ఏటి కాలువను వెంటనే జేసిబిల సహాయంతో సరిచేయడం జరిగింది.వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్ఐ రవీంద్రచారి ప్రజలకు సూచించారు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని వడిచర్ల గ్రామంలో వర్షం నీరు నిలిచిన ఇంటిలో ఉన్న కృష్ణ కుటుంబాన్ని అక్కడి నుండి సురక్షిత ప్రాంతంకు తరలించి వారికి 15కిలోల బియ్యంను అందించడం జరిగిందని అయన తెలిపారు.తుంకిమెట్లలో సార దస్తమ్మ ఇంటి గొడ కూలి పోవడంతో కూలిపోయిన ఇంటిని అయన పరిశీలించారు.వర్షాలు మరో రెండు రోజులు కురుస్తాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పురాతన (పాత) ఇండ్లలో ఉండకూడదని,అవసరమైతే తప్ప ప్రజలు బయటలకు రావద్దని ఆర్ఐ రవీంద్రచారి సూచించారు.అలాగే కూలిన ఇండ్ల బాధితుల వివరాలను ప్రభుత్వానికి పంపించనున్నట్లు అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వడిచర్ల,తుంకిమెట్ల గ్రామప్రజలు,రెవూన్యూ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

పూడూరు మండలంలో..

పూడూరు, జూలై 21, ప్రభాతవార్త : గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామం వద్ద ఈసీనది (పెద్దవాగు) పొంగి పొర్లింది.ఎగువన మండలం పరిధిలోని మంచన్‌పల్లి,కంకల్,మరియాపూర్, మాటుగూడ,పూడుగుర్తి, కడ్మూరు, చింతల్‌పల్లి,నిజాంపేట్ మేడిపల్లి,తుర్క ఎన్కెపల్లి తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు నుండి భారీగా కురిసిన వర్షానికి ఈసీనది (పెద్దవాగు)లో గురు, శుక్రవారాల్లో ఒక్కసారిగా నీటి ఉధృతి పెరిగింది.దీంతో కడ్మూరు గ్రామ సమీపంనుండి ప్రవహించే ఈనది (పెద్దవాగు)పై వంతెన లేకపోవడంతో వరద ఉధృతికి ఈ ప్రాంతంగుండా ప్రయాణించేవారి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది,అదేవిధంగా మండలంలోని మన్నెగూడ,పూడూరు సోమన్‌గుర్తి,రాకంచెర్ల,దేవనోనిగూడ,కెరవెల్లి,సిరిగాయపల్లి,పెద్ద ఉమ్మెంతాల్,మేడిపల్లి కలాన్,కుత్బల్లాపూర్ మేడికొండ,చెన్‌గోముల్, అంగడిచిట్టంపల్లి, బాకాపూర్, తదితర గ్రామాల్లో ఓ మోస్తరు నుండి భారీగా కురిసిన వర్షానికి సాకెరోనివాగు,బెండ్లవాగు,మోగిళ్లవాగు,ఒంపుఓడ్క,మామిళ్లఓడ్క తదితర వాగులు, వంకలు పొంగి పొర్లాయి.ఆకాశం మేఘావృతమైఉంది.

ధారూర్ మండలంలో..

ధారూర్ జూలై21,ప్రభాతవార్త : మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో శుక్రవారం వడ్డ నందు ఫౌండేసన్ చైర్మన్ బిఆర్ఎస్ నాయకులు వడ్ల నందు మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామ వాగును పరిశీలించారు.గతంలో ఏ నాడు కురివని విధంగా మూడు రోజులపాటు భారీ వర్షాలు కురవడంతో ధర్మపురు వాగును కొండాపూర్ కలాన్ సర్పంచ్ తొంట పరమేష్‌తో కలిసి ఆయన వాగు పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారీ వర్షాలు నేపథ్యంలో ఎవరు వాగుల వద్దకు గాని వంకల వద్దకు గాని వెళ్లవద్దని సూచించారు.వాగుల పక్కన ఉన్న పంట పొలాల వారు కొన్ని రోజుల పాటు వాటి జోలికి వెళ్లకూడదని ఎటువంటి పరిస్థితులు ప్రభుత్వం వారిని ఆదుకుంటుందని ఆయన సూచించారు.

అధిక వర్షాల పట్ల రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

-మండల వ్యవసాయ అధికారి నసీరుద్దిన్

పంటలను పరిశీలిస్తున్న ఏఓ నసీరుద్దిన్

పెద్దేముల్, జులై 21, ప్రభాతవార్త: అధిక వర్షాల పట్ల రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నసీరుద్దిన్ అన్నారు. పెద్దేముల్ మండలం కందనెల్లి, ఖానాపూర్ గ్రామాలలో అధిక వర్షాలకు గురైన పంట పొలాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నసీరుద్దిన్ మాట్లాడుతూ పత్తి, కంది, మొక్కజొన్న పంటల మధ్య నీరు నిలవకుండా చూసుకోవాలని అన్నారు. వర్షాలకు పత్తి పంట పసకరంగు మారె అవకాశం ఉందని, దానిని అధిగమించడానికి 10 గ్రాముల పోటాషియం నైట్రేట్ లేదా 19.19.19 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని అన్నారు. అదే విధంగా పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన తరువాత వెంటనే 25 కిలోల యూరియ 10 కిలోల పటాస్ ఎరువులను మొక్కకు సెంటిమీటర్ల దూరములో చేసుకోవాలని అన్నారు. అధిక తేమ వల్ల పత్తి మొక్కలకు వేరు కుళ్ళు తెగులు సోకకుండా మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బెండజం లీటరు నీటిలో కలిపి ఆ ద్రావాణాన్ని తెగులు సోకిన మొక్కకు పాదుల చుట్టు నేలపై వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏ వెంకటయ్య, రైతులు జగదీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్త పాసుపుస్తకాలు వచ్చిన రైతులు బీమా చేసుకోవాలి : ఎఈఓ శైలజ

దరఖాస్తు ఫారాలను తీసుకుంటున్న ఎఈఓ శైలజ.

బొంరాస్‌పేట్,జూలై21,ప్రభాతవార్త ః బొంరాస్‌పేట్ మండలం నాందార్‌పూర్ గ్రామంలో శుక్రవారం రైతుభీమా దరఖాస్తు ఫారాలను రైతుల నుండి ఎఈఓ శైలజ తీసుకున్నారు.కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు రైతుభీమా పథకం కోసం జూన్ 18 వరకు పాసుపుస్తకాలు వచ్చిన రైతులు ఆగస్టు 5వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని ఎఈఓ శైలజ తెలిపారు.రైతులు 18 నుండి 59 సంవత్సరాల వయస్సు ఉన్న వారు మాత్రమే అర్హులు అని ఆమే తెలిపారు.రైతులు దరఖాస్తు కొరకు దరఖాస్తు ఫారం,పట్టాదారు పాసుపుస్తకం,ఆధార్‌కార్డు,నామినీ ఆధార్ కార్డు జిరాక్స్‌లు తీసుకోని సంబంధిత ఎఈఓలను సంప్రదించాలని అన్నారు. అనంతరం రైతుభీమా దరఖాస్తు ఫారాలను రైతుల నుండి తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

వాగులు దాటే ప్రయత్నం చేయొద్దు

-దౌల్తాబాద్ ఎస్సై రమేశ్ కుమార్

దౌల్తాబాద్, జులై 21 ప్రభాతవార్త ః ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు వాగులు దాటే ప్రయత్నం చేయరాదని దౌల్తాబాద్ ఎస్సై రమేశ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని కుదురుమళ్ల వాగును పరిశీలించి ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రెండు వైపులా రోడ్డును మూసి వేయించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు వెళ్లరాదని సూచించారు. ఆపద సమయాల్లో డయల్ 100కు సమాచారం అందించాలన్నారు.

నీటి కలుషితాన్ని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి

దౌల్తాబాద్, జులై 21 ప్రభాతవార్త ః

భారీ వర్షాల కారణంగా గ్రామాల్లో నీటి కలుషితం అయ్యేందుకు అవకాశం ఉండటంతో ప్రజలను అప్రమత్తం చేయాలని ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్ గ్రామ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులకు తెలిపారు. వర్షాల కారణంగా రోడ్లు, కాల్వలు జలమయంగా మారడంతో పైపులైన్ లీకేజీలు ఉంటే తాగునీరు కలుషితం అయ్యేందుకు అవకాశం ఉందన్నారు. తాగునీటి ట్యాంకుల్లో చిన్న, చిన్న వానపాములు తోక పురుగులు వచ్చే చేరతాయన్నారు. పది రోజులకోసారి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. ప్రతీ రోజు ట్యాంకుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు.

ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవ్వాలి

-30న తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు

తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సు గోడపత్రికను ఆవిష్కరించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు

శంకర్‌పల్లి, జూలై 21 ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వాలని ఉద్యమకారుల చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి దేశమొల్ల ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఈ నెల 30వ తేదీన చేవెళ్లలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరఫున నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శంకర్‌పల్లి మండల కేంద్రంలోని అతిథి గృహంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించి ఆత్మగౌరవ సదస్సు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి దేశమోళ్ల ఆంజనేయులు, ఫోరం పార్లమెంటు ఇన్‌చార్జి యాలాల మహేశ్వర్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల జిల్లా మీడియా కార్యదర్శి బేగరి రాజు, జిల్లా నాయకుడు ఆకుల నవీన్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన తెలంగాణ ఉద్యమకారుడు, గిడ్డంగుల సంస్థ చైర్మన్, కవి, గాయకుడు సాయిచంద్‌కు ఘనంగా నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం వారితో కలిసి దేశమొల్ల ఆంజనేయులు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేయాలని, ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనేక త్యాగాలు చేసి మరణించిన ఉద్యమకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. చేవెళ్లలో జరిగే సదస్సుకు పెద్ద ఎత్తున హాజరు కావాలని డిమాండ్ చేశారు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఘట్‌కేసర్ రూరల్, జూలై 21, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు చెట్లు విరిగిపోవడంతో సర్పంచ్ కావేరి శుక్రవారం జేసీబీ యంత్ర సహాయంతో విరిగిన చెట్లను తొలగించారు. గ్రామంలోని పోచమ్మ గుడికి వెళ్లే దారిలో చెట్టువిరిగి రోడ్డుకు అడ్డంగా పడటంతో జేసీబీ యంత్ర సహాయంతో తొలగించినట్లు తెలిపారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామంలో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయని సర్పంచ్ పేర్కొన్నారు. ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు కార్యదర్శి సునీత, నాయకుడు వై. మశ్చేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

అవుశాపూర్‌లో వర్షాలకు విరిగిపడిన చెట్టును తొలగిస్తున్న సర్పంచ్ వై. కావేరి

మణిపూర్ ఘటనలో నిందితులను ఉరితీయాలి

విలేకరులతో మాట్లాడుతున్న ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు

కొడంగల్,జూలై 21ప్రభాతవార్త

మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘనటలో నిందితులకు ఉరిశిక్ష విధించాలని ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు ఎస్బీ.గుల్జన్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఇద్దరు మహిళలను నగ్నంగా ఉరేగించడం హేయమైన చర్య అంటూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడడం,హత్యలు, మానభంగాలు జరుగుతున్నా బిజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం సమంజసం కాదన్నారు.దేశంలో మతాల మద్య చిచ్చు రేపుతు దళితులు,ముస్లీంలు, గిరిజనులు, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ ప్రజలపై దాడులు జరుగుతున్నా నిందితులకు ఎలాంటి శిక్షలు, కేసులు విధించక పోవడం విచారకరమన్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగా అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి ఉంటే ఇలాంటి భౌతికదాడులను ప్రేరేపించడం మంచిపద్ధతి కాదన్నారు.మణిపూర్ సంఘటకు కేంద్ర ప్రబుత్వం పూర్తిగా బాధ్యత వహిస్తూ నిందితులకు కఠిన శిక్షలు అమలు చేయా లన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు సయ్యద్ ముస్తాఫా,షేక్ రోమాన్,ఎండీ.మూర్తుజా,హుస్సేన్,రమేష్‌నాయక్ పాల్గొన్నారు.

గురుకుల బాలికల వసతి గృహంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్

మొయినాబాద్ మండల సాంఘిక సంక్షేమ గురుకుల బాలిక వసతి గృహంలో విద్యుత్ షార్టుసర్క్యూట్ అయిన దృశ్యం

మొయినాబాద్, జూలై 21 ప్రభాతవార్త:

మొయినాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలిక వసతి గృహంలో ఈ నెల 20వ తేదీ గురువారం రాత్రి విద్యుత్ షార్టుసర్క్యూట్ అయ్యింది. ఇంత పెద్ద విద్యా వసతి గృహానికి ఒక ఎలక్ట్రీషియన్ కూడా లేకవడం గురుకుల వసతి గృహం అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి ముందస్తుగా ఎటువంటి జాగ్రత్తలు ఆర్‌సిఓ శారద సూచించలేదని చెబుతున్నారు. విద్యుత్ షార్టుసర్క్యూట్‌తో సుమారు 500 మంది విద్యార్థినులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటకు పరుగులు తీశారు. వర్షానికి దగ్గరలో ఉన్న గుడిలో విద్యార్థులు తలదాచుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య శుక్రవారం వసతి గృహాన్ని సందర్శించి సమస్యను పరిష్కరించారు. అలాగే సిపిఐ నాయకులు కూడా వసతి గృహాన్ని సందర్శించి ఒక్క ఎలక్ట్రీషియన్ కూడా లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నా తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో వసతి గృహం అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారు. దీంతో విద్యార్థినులు ఎంతో ఇబ్బంది పడ్డారు.

తండాలకు వేయించిన సీసీ రోడ్డును అప్పుడే మర్చిపోయారా?

- షాద్‌నగర్ గ్రంథాలయ డైరెక్టర్ ఎం.డి.సలీమ్

షాద్‌నగర్, జూలై 21, (ప్రభాతవార్త) : ఫరూఖ్‌నగర్ మండలంలోని ప్రతి తండాకు, ప్రతి గ్రామానికి బీఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలోనే ఎంతో అభివృద్ధి జరిదిందని షాద్‌నగర్ గ్రంథాలయ డైరెక్టర్ ఎం.డి.సలీమ్ అన్నారు. గత రెండు మూడు రోజులుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంత మంది నాయకులు తండాల్లో అభివృద్ధి జరగడం లేదని పదేపదే సోషల్ మీడియాల్లో వాపోతున్నారని ఇదీ సబబు కాదని అడిగి మరి వేయించుకున్న సీసీరోడ్లు సంగతి ఏంటని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ.... చించోడ్ గ్రామపంచాతీ పరిధిలోని గౌరి కుంట తండాలో ఉన్న ఇండ్ల పొడవునా ఇరు వైపులా ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు వేయించిది కేసీఆర్ ప్రభుత్వం కాదా, ఎమ్మెల్యే మంజూరు చేయించలేదా అని ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా ప్రతి ఇంటికి మీషన్ భగీరథ నల్లా నీరు, గ్రామాల్లో మీషన్ కాకతీయ పనులు చేపట్టలేదా అన్నారు. మరో తండా కేశ నాయక్ తండా, పటేల్ తండాలకు సహితం సీసీ రోడ్లు మంజూరు చేయించి వేయించిన ఘనత మన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. మీరు తిరిగే రోడ్లను చూస్తే అభివృద్ధి కనిపిండం లేదా శంకర్ భాయ్ అంటు ఆయన విమర్శించారు. మీ కమీషన్ల కోసం రోడ్డు అభివృద్ధిని ఆపుకొని పెట్టుకుంటే మాకేం సంబంధం నీ పిలుపు మేరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్థులందరూ వచ్చి గౌరికుంట కట్టపై నుంచి రోడ్డు వేయించిన సంగతి అప్పుడే మర్చిపోయారా ఆయన నిలదీశారు. స్వలాభం కోసం జరిగిన అభివృద్ధిని జరగలేదుఅనడం భావ్యం కాదని,ఇకనైనా అన్ని చూసి మాట్లాడాలని ఆయన హితవు పలికారు.

అధిక వర్షాలకు రైతులు జాగ్రత్త తీసుకోవాలి

-వికారాబాద్ జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ సూచన

పూడూరు, జూలై 21, ప్రభాతవార్త :

అధిక వర్షాలకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ సూచించారు.శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తి గ్రామంలో పంట పొలాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న,పత్తి మొక్కల సాళ్ల మధ్య నీరు నిలువకుండా బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు.అధిక వర్షాలవల్ల పత్తి మొక్కలు పసుపు రంగులోనికి మారే అవకాశం ఉందని,దీన్ని అధిగ మించడానికి మొక్క వయస్సును బట్టి 10 గ్రాముల పొటాషయం,నైట్రెట్ లేదా,19,19,19 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.అదే విధంగా పంట ఎదుగువలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25 కిలోల యూరియా 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కకు 5 సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలని వివరించారు.అధిక తేమవల్ల పత్తి మొక్కలకు వేరుకుళ్లు తెగులు సోకడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందని దీని నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బండజీమ్ లీటర్ నీటికి కలిపి ఆద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల పాదులచుట్టూ నేలపై వారం వ్యవధిలో రెండు సార్లు పోయాలని సూచించారు.ఈ సమయంలో మొక్కజొన్నలో అధికతేమ వలన బాస్వరంలోపం ఏర్పడి మొక్కలన్ని ఊద రంగులోకి మారే అవకాశం ఉంటుందన్నారు.వర్షాలు తగ్గిన తరువాత పొటాషియం నైట్రెట్ లేదా 19,19,19 10 గ్రాముల లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయ్యాలని వివరించారు.వర్షాలు పూర్తిగా ఆగిన తర్వాత మోతాదుగా ఎకరాకు 20నుండి25 కిలోల యూరియా 15 నుండి20 కిలోల యూరెట్ ఆఫ్ పొటాష్‌ను అందజేయాలన్నారు.కత్తెర పురుగు సమస్య ఎక్కువగా ఉంటే క్లోరంట్రానిలిప్రోల్ 0.4 మిల్లీ లీటర్ లేదా స్పైనటోరం 0.5 మిల్లీ లీటర్ నీటికి కలిపి ఆకుల సుడులు తడిచేలా పిచికారి చేయాలన్నారు.వర్షాలకు వరినాటు వేసిన పొలాలు పూర్తిగా దెబ్బ తింటున్నట్లైతే ఆ పొలాలను దమ్ము చేసి మళ్లీ స్వల్పకాలిక రకాలను ఎంచుకొని నేరుగా విత్తు కోవాలని తెలిపారు.చల్లటి వాతావరణంలో అగ్గి తెగులు సోకే అవకాశం ఉందని,దీని నివారణకు ట్రైసైక్లోజోల్ +మానుకోజెబ్ 2.5 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అద్యక్షుడు అనంతరెడ్డి,సర్పంచ్ సంధ్యా భాస్కర్‌రెడ్డి,మండల వ్యవసాయాధికారి తులసీరాం,ఏఈఓలు వర్ష,రాంబాబు,ఇలియాస్, గీత,శిరీష,పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పూడూరు మండలం సోమన్‌గుర్తిలో పంట పొలాలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ తదితరులు

బ్రిడ్జి నిర్మాణంతో తొలగిన తండావాసుల ఇబ్బందులు

-ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

నూతనంగా నిర్మించిన బ్రిడ్జిపై పూజలు చేస్తున్న తండావాసులు

కొడంగల్,జూలై 21ప్రభాతవార్త

కొడంగల్ మండల పరిధిలోని పొచమ్మతండా-మైసమ్మ తండా రహదారిలో వంతెన నిర్మాణంతో తాండావాసులు ఇబ్బందులు తొలగిపోయనట్లు తండా సర్పంచ్ శంకర్ నాయక్ తెలిపారు.ఆయా తండాల రహదారిలో వాగుపై వంతెన లేకపోవడంతో వర్షాకాలం తండాకు వెళ్ళాలంటే నానా ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుండేదని అలాంటిది ప్రస్తుత ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కృషితో వంతెన నిర్మించడం జరిగిందన్నారు.ఈ క్రమంలో గతరెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తండాల మద్యలో గల వాగు నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నా వంతెన నిర్మాణం చేపట్టడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోశమ్మతండాకు వంతెనపై నుంచి రాకపోకలు కొనసాగించడం జరిగిందన్నారు.ఈ క్రమంలో శుక్రవారం తండావాసులు వంతెనపై ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్‌నాయక్ మాట్లాడుతు ఎన్నో సంవత్సరాల కల నెరవేరినందున బ్రిడ్జిపై గొప్ప పండుగలా తాండావాసులు పూజలు నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు కాల్యానాయక్,పెంట్యానాయక్, పాండు నాయక్, రాములు,భవన్‌నాయక్,చందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి కమిషనర్,మేనేజర్ చేసిన కృషి ఏనలేనిది : చైర్మన్ కొండల్ రెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, జూలై 21, ప్రభాతవార్త:

పోచారం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసి పదోన్నతిపై బదిలీ అయిన అర్ర సురేశ్ చేసిన సేవలు కొనియాడదగినవని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన సురేశ్‌తో పాటు మేనేజర్‌గా పనిచేసిన నర్సింహులు బదిలీపై వెళ్లతున్న అధికారులకు శుక్రవారం అన్నోజిగూడ తులిప్స్ హోటల్‌లో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు విజయవంతం కావడానికి కమిషనర్ సురేశ్ చేసిన కృషి అభినందనీయమని అన్నారు. ఇటు ప్రజాప్రతినిధులు అటు ఉద్యోగులతో కలిసి మున్సిపాల్టిటీ అభివృద్ధిలో మమైకమై పనులు నిర్వహించారని అన్నారు. మేనేజర్‌గా పనిచేసిన నర్సింహులు చేసిన సేవలు చిరస్థాయిలో నిలుస్తాయని అన్నారు. కొత్తగా కమిషనర్‌గా విధులు చేపట్టిన పశ్య వేమన్‌రెడ్డి సైతం పోచారం మున్సిపల్ అభివృద్ధికి తనవంతు కృషి చేసి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, పలువురు కౌన్సిలర్లు బదిలీ అయిన కమిషనర్ సురేశ్‌తో పాటు మేనేజర్ నర్సింహులుకు పెద్ద ఎత్తున శాలువాతో పాటు పూలబొకేలు అందజేసి సత్కరించారు. సన్మాన గ్రహీతలు అయిన కమిషనర్ సురేశ్, మేనేజర్ నర్సింహులు మాట్లాడుతూ మున్సిపల్ పాలకవర్గం అందించిన సహకారంతోనే మున్సిపాల్టిని అభివృద్ధి పథంలో నడిపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ఎం. సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు బాలేశ్, ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, నర్రి ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, ఎ. శైలజ, బాలగోని వెంకటేశ్ గౌడ్, బి. హేమ, నల్లవెల్లి లక్ష్మి, బి. హరిప్రసాద్‌రావు, మోటుపల్లి పోచమ్మ, సుధాలక్ష్మి, సుర్వీ రవీందర్‌గౌడ్, అబ్బవతి సరిత, బద్దం మమతరాణి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. అక్రం అలీ, శంకర్, ఘట్‌కేసర్ మున్సిపల్ కమిషనర్ ఎండీ. సాబేర్ అలీ, మున్సిపల్ నాయకులు నర్రి కాశయ్య, అబ్బవతి నర్సింహ, మోటుపల్లి శ్రీనివాస్, ఏఈ. నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోచారం మున్సిపల్ కమిషనర్ సురేశ్, మేనేజర్ నర్సింహులు బదలీపై వెళ్లతున్న వీరివురిని తులిప్స్ హోటల్‌లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంతో చైర్మన్ కొండల్‌రెడ్డితో పాటు కౌన్సిలర్లు.

డైరీ హ్యాండ్ బుక్‌ను ఆవిష్కరించిన విద్యాశాఖ మంత్రి

డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి, తదితరులు.

మహేశ్వరం, జూలై 21, (ప్రభాతవార్త) : రంగారెడ్డి జిల్లా ప్రైవేటు కళాశాలల సంఘం కరస్పాండెంట్ల ఆధ్వర్యంలో రూపొందించిన డైరీ హ్యాండ్ బుక్‌ను విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ, సంఘం జిల్లా అధ్యక్షుడు జి.నారాయణరెడ్డి, కార్యదర్శి భారతకుమార్‌లతో కలిసి మంత్ర